ఎడిటర్ :
మంచె శరత్ చంద్ర
సంపుటి : 13
సంచిక : 267
పేజీలు : 5 వెల రూ. 2/-
ఆదివారం
26 అక్టోబర్ 2025
PUBLISHED FROM :
HYDERABAD

AM న్యూస్
ప్రతిదినం ప్రత్యేకం
www.amnews7.com

## సెల్‌ఫోన్ విప్పిన ప్రమాదం గుట్టు



2 లో

## పసిపిల్లలతో 'ఊపిరి బిగపట్టి' అడుగులు

ఆక్సిజన్ సిలిండర్ మూత ఊడిపోవడంతో ఆందోళన
మంత్రి దామోదర్ ఆదేశంతో వరంగల్ ఎంజీఎం సూపరింటెండెంట్ తొలగింపు



2 లో

### అక్రమ ఆస్తులు కూడబెట్టారని...

# బీర్ల అయిలయ్య పై ఫిర్యాదు..

- బొడుసు మహేష్..

**ఏ ఎం న్యూస్, హైదరాబాద్ :** ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అనతి కాలంలోనే అనేక అక్రమ ఆస్తులు కూడబెట్టారని ఆరోపిస్తూ ఆయనపై ఏసీబీకి ఇన్కమ్ టాక్స్ అధికారులకు వయోవకుడు ఫిర్యాదు చేశారు. బినామీ పేర్లపై స్థిరాస్తులను కూడా పెడుతున్నట్టు ఎమ్మెల్యే పై చేసిన ఫిర్యాదులు పేర్కొన్నారు. ఆలేరు నియోజకవర్గం తుర్కపల్లి మండలం గొల్లగూడెం కు చెందిన బొడుసు మహేష్... ఎమ్మెల్యే తీరుపై అనుమానంతో పలు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను సేకరించి ఏసీబీ ఐటి అధికారులకు ఫిర్యాదు చేసినట్టు మీడియాకు తెలిపారు. ఈపాటికి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అసెంబ్లీ ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న సందర్భంగా బిర్లా ఐలయ్య ఎన్నికల సంఘానికి తప్పుడు



అఫిడవిట్ సమర్పించినట్టు ఆరోపిస్తూ ప్రజా ప్రతినిధుల కోర్టులో మహేష్ ఈపాటికి కేసు వేయడం జరిగింది.

**ఫిర్యాదు చేసిన అనంతరం బోడుసు మహేష్ మాట్లాడుతూ..**



బీర్ల అయిలయ్య అనతి కాలంలోనే అనేక అక్రమ ఆస్తులు కూడబెట్టారని ఆయనపై రెండు ఫిర్యాదులు చేసినట్టు తెలిపారు. వాటిలో హైదరాబాద్‌లోని ఇన్‌కం ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ డైరెక్టర్ (ఇన్వెస్టిగేషన్)కు ఒకటి, యాంటీ కరప్షన్ బ్యూరో డైరెక్టర్ జనరల్‌కు మరొక ఫిర్యాదు చేశానని వెల్లడించారు. బొమ్మలరామారం మండలం, జనగాం జిల్లా నర్మేట మండలం వెల్దండ గ్రామంలో, స్థిరాస్తులను బినామీ పేర్లతో కొనుగోలు చేసినట్టు దీనిపై విచారణ జరపాలని అధికారులకు ఫిర్యాదు చేసినట్టు మహేష్ తెలిపారు.

### ఆధార్ లింక్ చేయకుంటే

# వేతనాలు ఆపేస్తం!

- అన్నిశాఖల ఉన్నతాధికారులకు ఆర్థికశాఖ ఆదేశాలు
- గత సెప్టెంబర్‌లోనూ ఇదే తరహాలో ఉత్తర్వులు
- అధికారుల నుంచి స్పందన కరువు
- ఇది చిరుద్యోగులను వేధించడమే: ఉద్యోగ సంఘాల ఫైర్




2 లో

# కాంగ్రెస్ జిల్లా పీఠాలు సగానికి పైగా బడుగు వర్గాలకే..

పరిశీలకులు, ముఖ్య నేతలిచ్చే ర్యాంకింగ్‌తో తుది ఎంపిక!
డీసీసీ అధ్యక్ష పదవులపై కేసీ వేణుగోపాల్ కసరత్తు
సీఎం, డిప్యూటీ సీఎం, పీసీసీ అధ్యక్షుడు, ఏఐసీసీ ఇన్‌ఛార్జితో చర్చలు ఉమ్మడిగా, విడివిడిగా అందరి అభిప్రాయాల సేకరణ..

2 లో



# కాంగ్రెస్‌కు ఝలక్ ఖాయం..

- జూబ్లీహిల్స్ గడ్డపై బీఆర్ఎస్ విజయం తథ్యం
- మెజార్టీ కోసం శ్రేణులు శ్రమించాలె
- ఈ గెలుపు జీహెచ్ఎంసీ గెలుపునకు నాంది
- ప్రజలు కాంగ్రెస్‌ను బొందపెట్టాలె
- మోసపూరిత పార్టీకి బుద్ధి చెప్పాలె
- నమ్మిగెలిపిస్తే నట్టేట ముంచిండ్రు
- రెండేండ్లయినా గ్యారెంటీలకు దిక్కులేదు
- హైడ్రాతో పేదల బతుకులు అతలాకుతలం
- కేసీఆర్‌ది అగ్రికల్చర్.. రేవంత్‌ది గన్‌కల్చర్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2 లో



# కాంగ్రెస్‌కు ఝులక్ ఖాయం..

**ఏఎం న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 25 :**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు ఝులక్ తప్పదని, బీఆర్ఎస్ ఘన విజయం తథ్యమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. మెజార్టీ కోసం గులాబీ శ్రేణులు శ్రమించాలని విజ్ఞప్తి చేశారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా కష్టపడి పనిచేయాలని, మాగంటి గోపీనాథ్ చేపట్టిన మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి ఆయన సతీమణి సునీత విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మోసం చేసిన కాంగ్రెస్‌కు జూబ్లీహిల్స్ ప్రజలు ఓటుతోనే బుద్ధిచెప్పాలని కోరారు. 'పింఛన్లు పెంచుతం.. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తం.. పెండ్లి చేసుకున్న ఆడబిడ్డలకు తులం బంగారమిస్తం.. యువతులకు స్కూటీలిస్తమని చెప్పి ధోకా చేసిన హస్తం పార్టీని బొందపెట్టాలి' అని పిలుపునిచ్చారు. యావత్ తెలంగాణ ప్రజానీకం జూబ్లీహిల్స్ వైపే చూస్తున్నదని, చైతన్యవంతమైన జూబ్లీహిల్స్ ప్రజలు గుద్దుడు గుద్దితే కాంగ్రెస్ తుక్కుతుక్కు కావాలని సూచించారు.
శనివారం షేక్‌పేట డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు మహేశ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో ఆ పార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వారికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ కేసీఆర్ పదేండ్ల పాలనలోనే నగరం అన్ని రంగాల్లో ముందునిలిచిందని గుర్తుచేశారు. 'బతుకమ్మకు కేసీఆర్ ఆడబిడ్డలకు చీరె పెడుతున్నరు.. పురుడుపోసుకున్న మహిళలకు కేసీఆర్ కిట్ ఇస్తున్నరు.. బిడ్డ లగ్గమైతే రూ.లక్ష కట్నం పెడుతున్నరు.. పేదోళ్లను కడుపులో పెట్టి చూసుకుంటున్నరని మీరంతా గుర్తించి జూబ్లీహిల్స్ సహా జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని సీట్లల్లో బీఆర్ఎస్‌ను గెలిపించిండ్రు.. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు ఎన్నిక ఏదైనా బీఆర్ఎస్‌ను ఆదరించిండ్రు' అని గుర్తుచేశారు. ఊర్లల్లో ఉన్నవారు రైతుబంధు, దళితబంధు, ఆసరా పింఛన్లు పెంచుతామని కాంగ్రెసోళ్లు చెప్పిన మాటలు విని మోసపోయారని, నమ్మి ఓటేసిన పాపానికి అరిగోస పడుతున్నారని, అందుకే తమలా మోసపోవద్దని జూబ్లీహిల్స్‌లో ప్రచారం చేసేందుకు వస్తామంటున్నారని చెప్పారు.

కేసీఆర్ పాలనలోనే హైదరాబాద్ అభివృద్ధి

పదేండ్ల పాలనలో హైదరాబాద్‌ను కేసీఆర్ అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారని, నగర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని కేటీఆర్ కొనియాడారు. 'షేక్‌పేటలో ఫ్లైఓవర్ కట్టినం.. మల్కపేట చెరువును పునరుద్ధరించినం.. రూ.5కే మంచి భోజనం పెట్టినం.. సుస్తీచేస్తే బస్తీ దవాఖాన పెట్టినం.. హిందువులకు బతుకమ్మ చీర, ముస్లింలకు రంజాన్ తోఫా, క్రిస్టియన్లకు క్రిస్మస్ కానుక అందజేసినం. కులమతాలకతీతంగా అన్నివర్గాలను కడుపులో పెట్టి చూసుకున్న ఘనత కేసీఆర్‌కే దక్కింది' అని వివరించారు. అందుకే ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రజలు బ్రహ్మాండంగా ఓట్లతో కేసీఆర్‌ను ఆశీర్వదించారని చెప్పారు.

ఉచిత నీటి పథకంపై కుట్ర

నగరంలో కేసీఆర్ తెచ్చిన 20 వేల లీటర్ల ఉచిత నీటి పథకాన్ని ఎత్తేసేందుకు రేవంత్ సర్కారు కుట్రలు చేస్తున్నదని కేటీఆర్ విమర్శించారు. ఆడోళ్లకు ఫ్రీ బస్సు ఇచ్చి మొగోళ్లకు టికెట్ రేట్లను డబుల్ చేసిందని, చదువుకునే పిల్లల బస్‌పాస్ చార్జీలను 25 శాతం పెంచి వంచించిందని ధ్వజమెత్తారు. 'అసెంబ్లీ ఎన్నికల ముందు అత్తకు రూ.4000, కోడలుకు రూ.2500, గ్యాస్, కరెంట్ ఫ్రీ, పింఛన్లు డబుల్ చేస్తం.. యువతులకు స్కూటీలు, బిడ్డల లగ్గానికి తులం బంగారం ఇస్తామన్నరు. ఇంటింటికీ వెళ్లి గ్యారెంటీ కార్డులు ఇచ్చి 100 రోజుల్లోనే అన్నీ చేస్తమని నమ్మబలికిండ్రు. 800 రోజులు దాటినా ఏదీ అమలు చేయలేదు' అని నిప్పులు చెరిగారు.

వాటాల కోసం సీఎం, మంత్రుల కొట్లాట

ప్రజలను గాలికొదిలి ఢిల్లీ చుట్టూ రేవంత్‌రెడ్డి చక్కర్లు కొడుతున్నారని, పాలన వదిలేసి మూటలు మోస్తున్నారని కేటీఆర్ దుయ్యబట్టారు. కంపెనీలు, పనుల్లో వాటాల కోసం ముఖ్యమంత్రి, మంత్రులు కొట్టుకుంటున్నారని మండిపడ్డారు. ఇదీ తాను చెప్పడంలేదని, ఓ మంత్రి కూతురే స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. కేసీఆర్ అగ్రికల్చర్‌ను తెస్తే రేవంత్‌రెడ్డి గన్‌కల్చర్ తెచ్చారని చురకలంటించారు. ఆయన అనుచరులు శాఖల వారీగా పంచుకొని దోపిడీ పర్వానికి తెరలేపారని, మంత్రులేమో పనులు చక్కబెట్టుకుంటూ పైసలు లెక్కబెట్టుకుంటున్నారని తూర్పారబట్టారు. ప్రజలు కాంగ్రెస్, కేసీఆర్ పాలనకు తేడా తెలుసుకోవాలని కోరారు. దగా చేసిన కాంగ్రెస్‌ను పాతరవేయాలని విజ్ఞప్తిచేశారు.

పేదల బతుకులు అతలాకుతలం

'రేవంత్ పాలనలో ఒక్క ఇటుక పేర్చలే.. తట్టెడు మట్టి ఎత్తలే.. ఒక్క ఇల్లు కట్టలే.. కానీ హైడ్రా తెచ్చి పేదల బతుకులను అతలాకుతలం చేస్తున్నడు' అంటూ కేటీఆర్ నిప్పులు చెరిగారు. పొద్దున లేస్తే మైకులు పట్టుకొని కేసీఆర్‌ను తిట్టడం తప్ప ప్రజలకు ఉద్ధరించిందేమీలేదని మండిపడ్డారు. 'జూబ్లీహిల్స్ ప్రజలారా తస్మాత్ జాగ్రత్త.. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆరు గ్యారెంటీలు ఇవ్వకున్నా, 420 హామీలు నెరవేర్చకున్నా, స్కూటీలు ఇవ్వకపోయినా, పింఛన్లు, దళితబంధు పెంచకున్నా..తులం బంగారం, కేసీఆర్ కిట్లు ఇవ్వకపోయినా తమను ప్రజలు నమ్మారని ఆ పార్టీ నేతలు ప్రచారం చేసుకునే ప్రమాదం ఉన్నది' అని హితబోధ చేశారు. రాష్ట్ర ప్రజానీకం జూబ్లీహిల్స్ ఫలితం కోసమే ఎదురుచూస్తున్నారని, వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని మాటతప్పిన కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాతపెట్టాలని పిలుపునిచ్చారు.

బాకీకార్డు చూపెట్టి గల్లాపట్టి అడగండి

ముస్లింలకు బడ్జెట్‌లో రూ.4 వేల కోట్లు ఇస్తామని, మైనార్టీ సబ్‌ప్లాన్ అమలు చేస్తామని చెప్పి కాంగ్రెస్ ధోకా చేసిందని కేటీఆర్ విమర్శించారు. ఓట్ల కోసం ఇంటికొచ్చే కాంగ్రెస్ నాయకుల ముందు బాకీకార్డులు పెట్టి నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మహిళలకు బాకీపడ్డ రూ. 60 వేలు, వృద్ధులు, ఒంటరి మహిళలకు రూ.48 వేలు, అన్నదాతలకు రెండు విడుతల రైతుబంధు ఇవ్వండని అడగాలని కోరారు. కాంగ్రెసోళ్ల మాయమాటలు నమ్మి ఓటేస్తే మరో మూడేళ్లు మోసపోవాల్సి వస్తుందన్న విషయాన్ని విస్మరించవద్దని సూచించారు. అన్ని వర్గాలకు మేలు చేసిన కేసీఆర్‌ను కాపాడుకోవాలంటే జూబ్లీహిల్స్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర మొదలుపెట్టాలని చెప్పారు. కార్యక్రమంలో మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, షేక్‌పేట డివిజన్ అధ్యక్షుడు ప్రదీప్, ముఠా జయసింహ, నందికంటి శ్రీధర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.
బీఆర్ఎస్‌లో చేరింది వీరే.. షేక్‌పేట డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు మహేశ్ ముదిరాజ్, శేషురాజు, వినయ్‌రాజు, గణేశ్, రోహిత్, శ్రీకాంత్, నవీన్, వెంకటేశ్, శివాజీ, రోహిత్, డాక్టర్ విద్యారాణి, సంగీత, మేఘన, దివ్య, రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, శ్రీదేవీ, విజయ, లావణ్య బీఆర్ఎస్‌లో చేరారు.
కలిసికట్టుగా బీఆర్ఎస్ బలాన్ని చాటాలి.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి బీఆర్ఎస్ బలాన్ని చాటాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇంటింటికీ వెళ్లి హైదరాబాద్, జూబ్లీహిల్స్ అభివృద్ధికి కేసీఆర్ పాలనలో చేసిన కృషిని, పూర్తిచేసిన పనులను విడమరిచి చెప్పాలని ఉద్బోధించారు. కేసీఆర్ పాలనలో చేపట్టిన పనులను వివరిస్తూనే కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలని కోరారు. గడపగడపకు వెళ్లి బాకీ కార్డులు పంచి రేవంత్ సర్కారు మోసపూరిత విధానాలను వివరించాలని చెప్పారు. శనివారం తెలంగాణ భవన్‌లో జీహెచ్ఎంసీ పరిధి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లతో సమావేశమయ్యారు.
జూబ్లీహిల్స్ అభ్యర్థి సునీత గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రచారశైలిపై దిశానిర్దేశం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నగర ప్రజలు కేసీఆర్‌పై నమ్మకముంచి 100 శాతం సీట్లలో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించారని గుర్తుచేశారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన అవసరమున్నదని స్పష్టంచేశారు. నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కార్పొరేటర్లకు స్పష్టమైన అవగాహన ఉన్నదని చెప్పారు. కేసీఆర్ పాలనలో గల్లీల్లో రహదారుల నిర్వహణ, ఎస్ఆర్‌డీపీ నిధుల ద్వారా నిర్మించిన ఫ్లైఓవర్లు, 20 వేల లీటర్ల ఉచిత తాగునీటి పథకం, నిరంతర నీటి సరఫరా, పారిశుధ్య కార్యక్రమాలు, చేపట్టిన అభివృద్ధి పనులు, అందించిన సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.
కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టాలి.. హైదరాబాద్‌లో రోజురోజుకూ దిగజారుతున్న కనీస అవసరాలైన పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, డ్రైనేజీల నిర్వహణ లాంటి సమస్యలను ప్రజలకు వివరిస్తూ హైదరాబాద్ అభివృద్ధిని విస్మరించి రాజకీయ డ్రామాలతో ప్రజలను రేవంత్ సర్కారు మోసం చేస్తున్న తీరును విడమర్చిచెప్పాలని కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్ మోసాలను, హైడ్రా పేరిట సాగించిన విధ్వంసాన్ని, దందాలు, చందాల వ్యవహారాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. జూబ్లీహిల్స్ ఎన్నిక గెలుపు జీహెచ్ఎంసీ గెలుపునకు నాంది అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని, కార్యకర్తలు, నాయకులు సమష్టిగా ముందుకుసాగితే మూడోసారి జీహెచ్ఎంసీపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వచ్చిందని, సమీప భవిష్యత్తులో పార్టీ మారిన ఖైరతాబాద్, శేర్‌లింగంపల్లి ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడడం, ఉపఎన్నికలు రావడం ఖాయమని స్పష్టంచేశారు.

# కాంగ్రెస్ జిల్లా పీఠాలు సగానికి పైగా బడుగు వర్గాలకే..

**ఏఎం న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 25 :**



తెలంగాణలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల నియామకంపై పార్టీ అధిష్ఠానం తుది కసరత్తు ప్రారంభించింది. మొత్తం 35 డీసీసీల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సగానికి పైగా కేటాయించాలని నిర్ణయించినట్లు సమాచారం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు అంశాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని కొత్త అధ్యక్షుల ఎంపిక ఉంటుందని పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రజాభిప్రాయం ఆధారంగా డీసీసీ అభ్యర్థులను ఎంపిక చేసేందుకు పరిశీలకులను నియమించిన నాయకత్వం.. వారిచ్చిన పేర్లపై రాష్ట్ర ముఖ్య నాయకుల నుంచి అభిప్రాయ సేకరణ మొదలుపెట్టింది. ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌ఛార్జి కేసీ వేణుగోపాల్ శనివారం దిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయం ఇందిరాభవన్‌లో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీచంద్‌రెడ్డి, తిరువళ్లూర్ ఎంపీ శశికాంత్ సెంథిల్ పాల్గొన్నారు. కేసీ వేణుగోపాల్ రాష్ట్ర నాయకుల నుంచి విడివిడిగాను, ఉమ్మడిగాను అభిప్రాయాలు సేకరించారు. సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల దాకా ఈ సమావేశాలు జరిగాయి.
సామాజిక న్యాయానికే ప్రాధాన్యం.. ఒత్తిళ్లు, సిఫార్సులతో పనిలేకుండా డీసీసీ అధ్యక్షుల ఎంపిక జరుగుతుందని ఏఐసీసీ స్పష్టం చేసినట్లు సమాచారం. సామాజిక న్యాయానికే ప్రాధాన్యమివ్వాలని రాష్ట్ర నేతలు కోరినట్లు తెలిసింది. ప్రతి డీసీసీకి ఏఐసీసీ పరిశీలకులు ఇచ్చిన ఆరేసి మంది అభ్యర్థులకు ఒకటి, రెండు, మూడు.. ఇలా ర్యాంకులివ్వాలని ఏఐసీసీ సూచించగా.. ముఖ్యనాయకులంతా ఈ మేరకు తమ ప్రాథమ్యాలను విడివిడిగా తెలిపారు. వీరితోపాటు ఏఐసీసీ పరిశీలకులిచ్చిన ర్యాంకింగ్ ప్రకారం.. అత్యధిక ప్రాధాన్యం దక్కిన అభ్యర్థులకు అవకాశం ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిల్లీకి వెళ్లనందున ఏఐసీసీ నేతలు ఆయన అభిప్రాయాలను ఫోన్ ద్వారా అడిగారు. రాతపూర్వకంగా కూడా అభిప్రాయాలను పంపాలని సూచించినట్లు సమాచారం.

పార్టీ బలోపేతంపై చర్చించాం: భట్టి

సమావేశానంతరం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విలేకరులతో మాట్లాడుతూ.. "తెలంగాణలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే విషయమై చర్చించేందుకు మమ్మల్ని ఇక్కడికి పిలిచారు. దీనిపై కేసీ వేణుగోపాల్‌తో సమావేశమయ్యాం. ఆయన దగ్గర ఉన్న సమాచారం ఆధారంగా తదుపరి ఏం చేయాలన్న దానిపై మాతో చర్చించారు. అందుకు సంబంధించి మా అభిప్రాయాలు చెప్పాం" అని తెలిపారు. అంతకుముందు మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. "పార్టీ అధిష్ఠానం ఈ నెలాఖరులోపు డీసీసీ అధ్యక్షుల తుది జాబితాను వెలువరించే అవకాశం ఉంది. ఎంపికలో సోషల్ ఇంజినీరింగ్ ఉంటుంది. అన్ని వర్గాలను కలుపుకొనిపోతూ ప్రభుత్వ కార్యక్రమాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లగలిగే వారికే అధిష్ఠానం ప్రాధాన్యమిస్తుంది. ఏఐసీసీ పరిశీలకులు ఒక్కో డీసీసీకి కనీసం ఆరుగురి పేర్లతో జాబితా తయారు చేసి అధిష్ఠానానికి సమర్పించారు. ఆ జాబితాలో అన్ని సామాజికవర్గాలవారు ఉంటారు. వాటన్నింటినీ వడబోసిన తర్వాత రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని, సామాజిక న్యాయాన్ని పాటిస్తూ అధిష్ఠానం తుది ఎంపిక చేస్తుంది. మహిళలు సహా అన్నివర్గాలకు న్యాయం చేసే అవకాశం ఉంటుంది" అని పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యనాయకులతో తాను సమావేశమై చర్చించినట్లు కేసీ వేణుగోపాల్ ఎక్స్‌లో పేర్కొన్నారు. సంబంధిత ఫొటోలను పోస్టు చేశారు.

# పసిపిల్లలతో 'ఊపిరి బిగపట్టి' అడుగులు

**ఏఎం న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 25 :**
ఎంజీఎం ఆసుపత్రి(వరంగల్): వంద మీటర్ల దూరం... మొత్తం గుంతలు, వర్షపునీరు. చేతిలో ఇద్దరు శిశువులు.. వారికున్నది ఒకటే ఆక్సిజన్ సిలిండర్.. సిబ్బంది నిర్దాక్షిణ్యంగా వదిలేసిపోవడంతో తల్లిదండ్రులే బిక్కుబిక్కుమంటూ బయలుదేరారు. దారి మధ్యలోనే గతుకులకు సిలిండర్ మూత ఊడిపోవడంతో పిల్లలకు ఏమవుతుందోనని ఉక్కిరిబిక్కిరయ్యారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో పేషెంట్ కేర్ సిబ్బంది నిర్లక్ష్యానికి అద్దంపట్టిన ఘటన ఇది. పిల్లల విభాగంలో చికిత్స పొందుతున్న ఇద్దరు శిశువులకు శనివారం ఎక్స్‌రే తీయించాలని వైద్యులు సూచించారు. ఎక్స్‌రే విభాగం అక్కడి నుంచి 100 మీటర్ల దూరంలో ఉండగా... ఆ దారంతా గుంతలు ఏర్పడి, వర్షపు నీరు నిలిచి అధ్వానంగా ఉంది. ఈ మార్గంలో పేషెంట్ కేర్ సిబ్బంది ఒకటే సిలిండర్‌తో ఇద్దరు పిల్లలకూ ఆక్సిజన్ అందిస్తూ తీసుకెళ్లారు. ఎక్స్‌రే తీశాక పిల్లలను మీరే వార్డుకు తీసుకెళ్లండని తల్లిదండ్రులకు చెప్పి వెళ్లిపోయారు. దీంతో వారు గుంతల దారిలో ఇద్దరు పిల్లలను ఆక్సిజన్ సిలిండర్‌తో సహా తీసుకెళ్లసాగారు. ఈ క్రమంలో సిలిండర్ మూత ఊడిపోయి గ్యాస్ లీకవడంతో ఆందోళనచెందారు. అక్కడే ఉన్న కొందరు రోగులు గట్టిగా అరవడంతో పేషెంట్ కేర్ సిబ్బంది చేరుకొని లీకేజీ అరికట్టారు. ఏమాత్రం ఆలస్యమైనా ఊపిరందక పిల్లల ప్రాణాలకు ముప్పు ఏర్పడేది. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ కిశోర్‌ను పదవి నుంచి తొలగించాలని ఆదేశాలిచ్చారు. ఆసుపత్రిని గాడిన పెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినాకు సూచించారు. ప్రతి వారం ఎంజీఎంపై సమీక్ష చేసి తనకు నివేదిక ఇవ్వాలని డీఎంఈ నరేంద్రకుమార్‌ను ఆదేశించారు. ఆసుపత్రిలో ఏళ్లుగా పాతుకుపోయిన ఉద్యోగుల వివరాలు, వారి పనితీరుపై కూడా నివేదిక సమర్పించాలన్నారు.

# స్లీపర్ బస్సుల్లో ప్రమాదాలు ఎక్కువే

## ఇటీవలే రాజస్థాన్‌లో ఇలాంటి ఘోరమే

## స్లీపింగ్ సిస్టమ్‌తో ప్రమాదం నుంచి బయటపడలేని వైనం

హైదరాబాద్,అక్టోబర్25: కర్నూలు జిల్లాలో చోటుచేసుకున్న బస్సు దుర్ఘటన అనేక కుటుంబాలకు తీరని విషాదాన్ని మిగిల్చింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ట్రావెల్స్ బస్సులో శుక్రవారం తెల్లవారుజామున మంటలు చెలరేగి పలువురు సజీవ దహనమైన సంగతి తెలిసిందే. సరిగ్గా 10 రోజుల క్రితం రాజస్థాన్‌లోనూ ఇదేతరహా ప్రమాదం జరిగి 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఇవే కాదు.. గత కొన్నేళ్లుగా స్లీపర్ బస్సుల్లో జరుగుతోన్న ప్రమాద ఘటనలు ప్రయాణికుల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. వీటి నిర్వహణకు కఠిన నిబంధనలు తీసుకురావాలనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.
సాధారణంగా స్లీపర్ బస్సుల్లో 30 నుంచి 36 బెర్త్‌లు ఉంటాయి. అదే మల్టీ యాక్సిల్ బస్సులైతే 36-40 మంది ప్రయాణించవచ్చు. ఒక్కో బెర్త్ ఆరు అడుగుల పొడవు.. 2.6 అడుగుల వెడల్పులో ఉంటుంది. అయితే బెర్త్‌లను అనుసంధానించే గ్యాలరీతోనే ఇక్కడ సమస్య. ఈ గ్యాలరీలు చాలా ఇరుకుగా ఉండటంతో ఒకసారి ఒక వ్యక్తి మాత్రమే వెళ్లడానికి వీలుంటుంది. ప్రమాదాల సమయంలో ప్రయాణికులు ఈ ఇరుకైన ప్రాంతం నుంచి వేగంగా బయటకు రాలేకపోతున్నారు. స్లీపర్ బస్సుల్లో ప్రయాణం సౌకర్యవంతంగానే ఉంటున్నా.. సీట్ల మధ్యలో పరిమిత స్థలం వల్ల ప్రయాణికుల కదలికలకు తీవ్ర ఇబ్బందిగా ఉంటోందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్లే ప్రమాదం జరిగినప్పుడు ఎక్కువమంది లోపల చిక్కుకుపోతున్నారని అభిప్రాయపడుతున్నారు. ఇక, స్లీపర్ బస్సుల ఎత్తు కూడా మరో సమస్యగా మారుతోంది. సాధారణంగా వీటి ఎత్తు 8-9 అడుగుల వరకు ఉంటోంది. ఒకవేళ బస్సు ఉన్నట్టుండి ఒక వైపునకు ఒరిగిపోయినప్పుడు.. ప్రయాణికులు కిటికీలను లేదా ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లను చేరడం కష్టంగా మారుతోంది. ఈ ఎత్తు వల్ల రెస్క్యూ ఆపరేషన్‌కు కూడా ఆటంకం కలుగుతోంది. బస్సు ఎక్కి ప్రయాణికులను బయటకు తీసేలోపు మృతుల సంఖ్య పెరుగుతోందని నిపుణులు భావిస్తున్నారు. 300 నుంచి 1000 కిలోమీటర్ల దూరం ఉండే ప్రయాణాలకు స్లీపర్ బస్సులను అధికంగా వినియోగిస్తున్నారు. సాధారణంగా ఈ బస్సులు రాత్రి వేళల్లోనే ఎక్కువగా ప్రయాణిస్తాయి. దీంతో డ్రైవర్‌కు అలసట లేదా మగత వచ్చే ముప్పు కూడా ఎక్కువగా ఉంటోందని నిపుణులు చెబుతున్నారు. అధునాతన బస్సుల్లో డ్రౌజీనెస్ అలర్ట్ సిస్టమ్‌లను ఏర్పాటు చేస్తున్నా.. వాటి పనితీరు, సామర్థ్యంపై ఇంకా అనుమానాలు ఉన్నాయి. డ్రైవింగ్ సమయంలో తాము నిద్ర మత్తులో ఉంటున్నామని 25శాతం మంది డ్రైవర్లు అంగీకరించినట్లు 2018లో నిర్వహించిన ఓ సర్వేలో వెల్లడైంది. అర్ధరాత్రి తర్వాత నుంచి ఉదయం 6 గంటల్లోపు డ్రైవర్లు నిద్రలోకి జారుకునే అవకాశం ఉందని పలు అధ్యయనాలు పేర్కొన్నాయి.



ప్రమాదాల సమయంలో మొదటి రెండు నిమిషాల్లో ప్రతిస్పందించే తీరే అత్యంత కీలకమని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా స్లీపర్ బస్సుల్లో ఎక్కువ మంది ప్రయాణికులు నిద్రలోనే ఉంటారు. సీట్లలో మెలకువగా ఉన్నవారు లేదా ప్రమాదం జరిగిన వెంటనే తేరుకున్న వారు ప్రాణాలతో బయటపడే అవకాశం ఎక్కువగా ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇక, అప్పర్ బెర్త్‌ల్లో ఉన్నవారు బయటపడటం చాలా క్లిష్టంగా ఉంటోందని అంటున్నారు.ఈ స్లీపర్ బస్సులు తొలుత పశ్చిమదేశాల్లో నడిపేవారు. సిటీల మధ్య వినోద ప్రయాణాల కోసం వీటిని వినియోగించేవారు. ఆ తర్వాత సాధారణ ప్రజా రవాణాలో ఇవి భాగమయ్యాయి. అయితే, వీటిల్లో జరుగుతోన్న ప్రమాదాల కారణంగా కొన్ని దేశాలు స్లీపర్ బస్సుల వినియోగాన్ని తగ్గించుకుంటున్నాయి. చైనాలో 2009 తర్వాత నుంచి 13 స్లీపర్ బస్సు ప్రమాదాలు జరిగి 252 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో 2012లో వీటి రిజిస్ట్రేషన్లను చైనా నిలిపివేసింది.

# సెల్‌ఫోన్ విప్పిన ప్రమాదం గుట్టు

**కర్నూలు :**
కర్నూలు శివారులో జరిగిన ఘోర బస్సు ప్రమాదం కేసు ఛేదనలో ద్విచక్ర వాహనదారుడు శివశంకర్ సెల్‌ఫోన్ కీలకపాత్ర పోషించినట్లు తెలిసింది. శివశంకర్, స్నేహితుడు ఎర్రిస్వామితో కలిసి ద్విచక్రవాహనంపై డోన్‌కు బయలుదేరాడు. చెట్లమల్లాపురం వద్ద డివైడర్‌ను ఢీకొని శివశంకర్ అక్కడికక్కడే మృతిచెందాడు. స్వల్పంగా గాయపడిన ఎర్రిస్వామి... శివశంకర్ మృతదేహాన్ని రోడ్డు పక్కకు జరిపి అతడి సెల్‌ఫోన్ తీసుకుని తన స్వగ్రామమైన రాంపల్లికి వెళ్లిపోయాడు. పోలీసులు దర్యాప్తులో భాగంగా శుక్రవారం శివశంకర్ సెల్‌ఫోన్ కోసం గాలించగా లభ్యం కాలేదు. ఫోన్ నంబరు ఆధారంగా అన్వేషించగా రాంపల్లిలో ఎర్రిస్వామి వద్ద ఉన్నట్లు బయటపడింది. పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని విచారించడంతో ప్రమాదానికి దారితీసిన కారణాలను వివరించాడు. తర్వాత పోలీసులు పెట్రోలుబంకులో సీసీటీవీ ఫుటేజీ సేకరించారు. అదే మొత్తం గుట్టు విప్పింది.

# ఆధార్ లింక్ చేయకుంటే వేతనాలు ఆపేస్తం!

**ఏఎం న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 25 :**
ప్రభుత్వంలో పనిచేసే అన్ని రకాల ఉద్యోగుల ఆధార్, సెల్‌ఫోన్ నంబర్‌తోసహా పూర్తి వివరాలను శనివారం అర్ధరాత్రిలోగా ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా శనివారం అన్ని శాఖల ఉన్నతాధికారులకు సర్క్యులర్ పంపించారు. పోర్టల్‌లో వివరాలు పొందపర్చని ఉద్యోగుల అక్టోబర్ నెల వేతనాలను విడుదల చేయబోమని హెచ్చరించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో శాశ్వత, తాతాలిక ఉద్యోగులు మొ త్తం 10.14 లక్షల మంది ఉన్నారు. వీరందరి పేర్లు, హోదా, ఆధార్, ఫోన్ నంబర్లు తదితర వివరాలన్నీ ప్రతి నెలా 10 వరకు ఆర్థికశాఖ నిర్వహణ పోర్టల్ (ఐఎఫ్ఎంఐఎస్)లో నమో దు చేయాలని గత నెల సెప్టెంబర్‌లో ఉత్తర్వు లు జారీ అయ్యాయి.
ఈ నెల 16 వరకు సగం మంది వివరాలు కూడా పోర్టల్‌లో నమోదు చేయలేదు. 5.21 లక్షల మంది శాశ్వత ఉద్యోగులకుగాను 2.22 లక్షల మంది వివరాలే నమోదయ్యాయి. ఇక తాత్కాలిక ఉద్యోగుల్లో 4.93 లక్షల మందికిగాను 2.74 లక్షల మంది వివరాలే నమోదు చేశారు. ఏ ఒక శాఖ కూడా వందశాతం ప్రక్రియను పూర్తి చేయలేదు. ఈ క్రమంలో ప్రభుత్వ శాఖలు, సంస్థ లు, పీఎస్‌యూలు, యూనివర్సిటీలు, కార్పొరేషన్లు, సొసైటీలు, ఇతర సంస్థల్లో పనిచేసే ప్రభుత్వ, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, ఫుల్‌టైమ్, పార్ట్‌టైమ్, దినసరి వేతనాలకు పనిచేసే వివిధ రకాల ఉద్యోగుల పూర్తి వివరాలను ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్‌లో నమోదుచేయాలని మరోసారి ఆదేశించారు. కొన్ని కార్యాలయా ల్లో తాతాలిక ఉద్యోగులు మానేసినా, అనధికారికంగా సుదీర్ఘ సెలవులో వెళ్లినా వారి పేర్ల తో వేతనాలు డ్రా చేస్తున్నారనే విమర్శలు ఉ న్నాయి. ఈ క్రమంలో ఉద్యోగుల వివరాలను నమోదు చేయడం ద్వారా ఎంతమంది పనిచేస్తున్నారనే స్పష్టమైన వివరాలు తెలుస్తాయని భావిస్తున్నారు. పోర్టల్‌లో ఉద్యోగుల వివరాలను నమోదు చేయడం వల్ల వేతనాల చెల్లింపులో పారదర్శకత ఉంటుందని అధికారవర్గాలు చెప్తున్నాయి.
చిరుద్యోగులపై కత్తి.. ప్రభుత్వ శాఖల్లో ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు భారీ సంఖ్యలోనే ఉన్నారు. వీరికి ప్రభుత్వం ఇచ్చే ఉత్తర్వులపై అవగాహన ఉం డదు. ఇప్పటికే మూడుసార్లు ఆధార్‌కార్డు అప్‌డేట్ చేయాలన్నారు. ప్రభుత్వం వద్దే ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల సమాచారముంటుంది. ఏజెన్సీల ద్వారా అప్‌డేట్ చేయవచ్చు. లేదా ఆ ఏజెన్సీలను రద్దుచేయవచ్చు. అలా చేయకుం డా ఉద్యోగుల వేతనాలు కట్ చేస్తామనడం అత్యంత దారుణమని ఉద్యోగ సంఘాల నేతలంటున్నారు. చిరుద్యోగుల్లో ఎక్కువగా ము న్సిపాలిటీ, స్థానిక సంస్థల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులే ఉన్నారు. చిరుద్యోగులకు నష్టం జరిగితే ఊరుకోబోమని, వేతనాలు ఆపితే సహిం చే ప్రసక్తే లేదని ఉద్యోగ సంఘాల నేతలంటున్నారు. బోగస్ ఉద్యోగులున్నారని లీకులిస్తున్నారంటే ఇన్నాళ్లు కండ్లుమూసుకున్నారా? అని ప్రశ్నించారు. 20 నెలలుగా వేతనాలెలా ఇచ్చారని నిలదీస్తున్నారు. ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలను ఎందుకు కట్టడిచేయలేకపోతున్నారని అంటున్నారు. ఇప్పటికే కొన్ని శాఖల్లో ఉద్యోగుల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. మైనార్టీ పాఠశాలల్లో మూడు-నాలుగు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఎస్సీ, బీసీ, ఎస్టీ సంక్షేమశాఖల్లోనూ ఇదే పరిస్థితి. ఆరోగ్యశాఖలో ఆలస్యంగా వేతనాలందాయి.
కార్పొరేషన్ హామీ ఏమైనట్టు.. ఆర్థికశాఖ ద్వారా అందిన సమాచారం ప్రకారం.. రాష్ట్రంలో 4.94లక్షల మంది ఉద్యోగులు ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారు. వీరిలో 81,341 కాంట్రాక్ట్ ఉద్యోగులు కాగా, మరో 53వేల మంది మల్టీపర్పస్ ఉద్యోగులు. 1.27లక్షల మంది ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తుండగా, డెయిలీవేజెస్, ఎన్ఎంఆర్, ఎంటీఎస్, సెర్ప్‌లో మరో 13వేల మంది పనిచేస్తున్నారు. గౌరవ భృతి పొందుతున్న వారు 2.18లక్షల మంది ఉన్నారు. తాము అధికారంలోకి వస్తే ఏజెన్సీ వ్యవస్థను రద్దుచేస్తామని కాంగ్రెస్ హామీనిచ్చింది. ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటుచేస్తామని తెలిపిం ది. కానీ పీఠమెక్కాక ఈ హామీని విస్మరించిం ది. కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే ఉద్యోగులకు భద్రత, కమీషన్ల దందాకు చెక్ పడుతుంది. గత ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు, కార్పొరేషన్ హామీని బుట్టదాఖలు చేసేందుకే ఆధార్‌కార్డులను తెరపైకి తెచ్చారని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నేత శ్రీధర్ ఆరోపించారు.
హెచ్‌వోడీలను తీసివేయాలి.. ఇప్పటివరకు ఏయే శాఖల్లో ఐఎంఎఫ్ఐఎస్ పోర్టల్‌లో ఉద్యోగుల వివరా లు నమోదు చేయలేదో ఆ శాఖ హెచ్‌వోడీ, ఎండీ, ఉన్నత అధికారులను ఉ ద్యోగంలో నుంచి తీసివేయాలి. ప్రభు త్వ సీఎస్ నుంచి ఆదేశాలు వచ్చినా స్పందించడం లేదంటే.. ఇంతకన్నా దౌర్భాగ్యం ఇంకేమీ ఉండదు. మీరు ఎటువంటి తప్పు చేయనపుడు ఎందు కు నమోదు చేయడం లేదు? మీరు గవర్నమెంట్‌ను ఎంత మోసం చేశా రో? ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి. అధికారుల నిర్లక్ష్యానికి మేము శిక్ష అనుభవించాలా? ఇది ఎకడి న్యాయం? వాళ్లకు ప్రతినెలా ఒకటో తేదీన వేతనం పడుతున్నది. అందుకే వాళ్లకు మా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల బాధ తెలియ దు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీతం కూడా నిలిపివేయాలి. అప్పుడు మా బాధ తెలుస్తుంది. లేనిపక్షంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ పోరాటం చేస్తుంది. -తెలంగాణ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ కమిటీ

# అభ్యర్థి వి. నవీన్ యాదవ్ గెలిపించండి

## - రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్..

**ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :**





జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వి. నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా మాజీ కార్పొరేటర్ సంజయ్ గౌడ్, యూసఫ్ గూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఫిరోజ్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం శ్రీకృష్ణ నగర్, వెంకటగిరి లోని పలు ప్రాంతాలలో ఎన్నికల ప్రచారంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్. ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి కోసం, శ్రీకృష్ణ నగర్ లోని సమస్యల కోసం మంచి మనసున్న నవీన్ యాదవ్ ను గెలిపించాలని స్థానిక ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో డివిజన్ కు సంబంధించిన సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళ నాయకు రాళ్లు, పాల్గొన్నారు.

# సిపిఎస్ ఇంటర్వ్యూలో జరిగిన అవకతవకలపై నిజనిర్ధారణ కమిటీ వేయాలి

## సీనియర్ అధ్యాపకులకు న్యాయం జరిగే వరకూ నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయి



ఏ ఎం న్యూస్ ఓయూ:


ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన సి ఏ ఎస్ ఇంటర్వ్యూలో చాలామంది అధ్యాపకులకు ప్రమోషన్ రాకుండా రిజెక్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఔట అధ్యక్షులు ప్రొఫెసర్ మనోహర్ అన్నారు. ఈ మేరకు శనివారం లంచ్ అవర్ లో ఆర్ట్స్ కళాశాల ముందు అధ్యాపకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఔటా అద్యక్షులు మనోహర్ మాట్లాడుతూ ప్రమోషన్ల విషయంలో అధ్యాపకులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. గత 22 రోజులకు పైగా అధ్యా పకులు నిరసనలు వ్యక్తం చేస్తున్న యూనివర్సిటీ అధికారులు, ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. ప్రమోషన్ల విషయంలో అధ్యాపకులకు న్యాయం జరిగే వరకూ వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ధర్నాలు రౌండ్ టేబుల్స్ సమావేశాల వంటి కార్యక్రమాలు సైతం చేపడతామన్నారు. ఇంతమంది సీనియర్ అధ్యాపకులకు ప్రమోషన్స్ ఇవ్వకుండా యూనివర్సిటీని హైస్టాండర్డ్‌లో ఏ విధంగా తీసుకెళ్లదలుచుకున్నారో ఓయూ వైస్ ఛాన్సర్ స్పష్టం చేయాలన్నారు. అధ్యాపకులు చేస్తున్న నిరసనకార్యక్రమానికి రిపబ్లిక్ అనిపార్టీ ఆఫ్ ఇండియా (భీమ్ రావు అంబేద్కర్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గాలి వినోద్ కుమార్ సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నతానియల్, వెంకటదాస్, సుజాత, రామచందర్, గంగాధర్, అపర్ణ రామకృష్ణ తదితరులున్నారు.



### జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థి

## విజయం కోసం బిజెపి శ్రేణుల ప్రచారం

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఈ పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఎర్రగడ్డ డివిజన్లో శాస్త్రి నగర్ బూత్ నంబర్ 371 లో బిజెపి శ్రేణులు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు వీరమల్ల కేశవరావు. జిల్లా నాయకులు మణి భూషణం. అల్లూరి రామరాజు, రామ్‌రెడ్డి, నర్సింగ్ పాల్గొన్నారు.

### అభ్యర్థి నిమాగంటి సునీత గోపీనాథ్‌కు

## బ్రహ్మరథం పట్టిన శ్రీరామ్ నగర్ వాసులు..

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



రహమత్ నగర్ డివిజన్( జూబ్లీహిల్స్ నియోజకవర్గం) శ్రీ రామ్ నగర్ లొ శనివారం ఇంటింటా ప్రచారం చేసారు జూబ్లీహిల్స్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి అభ్యర్థిని మాగంటి సునీత గోపీనాథ్. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు , మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్ రెడ్డి, దాస్యం వినయ్ భాస్కర్‌తో పాటు తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ లోని వివిధ డివిజన్ల కార్పొరేటర్లతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. శ్రీరామ్ నగర్ కాలనీవాసులు మాగంటి సునీతమ్మకు బ్రహ్మరథం పట్టారు. ప్రతి ఇంటిలో సాదరంగా ఆహ్వానించి కారు గుర్తుకే ఓటేస్తామని, మాగంటి గోపన్న చేసిన సేవలు మేము ఎప్పుడూ మర్చిపోలేము అని తెలిపి గోపన్నతో ఉన్న తమ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మైనారిటీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### కార్మిక నగర్‌లో కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డితో

## ప్రచారంలో పాల్గొన్న టీ. లక్ష్మణ్..

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



కార్మిక నగర్( జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్)లో శనివారం భారతీయ జనతా పార్టీ రహమత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు టీ.లక్ష్మణ్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి. కార్మికనగర్‌లోని ప్రతి ఇంటికి వెళ్లి, బిజెపి కరపత్రాలను ఇచ్చి, కేంద్ర ప్రభుత్వం చేసిన పనులు, పథకాలు గురించి స్థానిక ప్రజలకు వివరించి జూబ్లీహిల్స్ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి లంకలదీపక్ రెడ్డిని గెలిపించాలనికోరారు ఈకార్యక్రమంలో డివిజన్‌కి సంబంధించిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాళ్లు, పాల్గొన్నారు.

### వి.నవీన్ యాదవ్ పై చేసిన వ్యాఖ్యలు

## ఉపసంహరించుకోవాలి: దేవుని సతీష్ మాదిగ

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడా డివిజన్ చెక్ పోస్ట్ లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వి.నవీన్ యాదవ్ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం శనివారం సాయంత్రం ఏర్పాటు చేశారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ,కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దేవుని సతీష్ మాదిగ. ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ మాజీ మాజీ మంత్రి, పేదల పెన్నిధి పీ.జనార్దన్ రెడ్డి వారసుడుగా నవీన్ యాదవ్ నిలబడ్డారని ఆయన గెలుపు కోసం అందరూ కృషి చేయాలని కోరారు మాజి ముఖ్యమంత్రి కెసిఆర్ అందరిని కలుపుకొని పోయే మంచి మనిషి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్న శ్రీశైలం యాదవ్ కుటుంబాన్ని రౌడీ షీటుగా ప్రచారం చేయడం సబబు కాదని అన్నారు నవీన్ యాదవ్ పైన రౌడీ షీట్ అని ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన వారిని ప్రశ్నించారు ఈ వ్యాఖ్యలు వారు ఉపసంహరించుకోవాలని కోరుతున్నానని అన్నారు ఈ విధంగా ప్రచారం చేయడం ఆపాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు, వారితోపాటు ఆర్, ఎస్. ప్రవీణ్ కుమార్ కు మీడియా పూర్వకంగా తెలుపుతున్నామని అన్నారు వి.నవీన్ యాదవ్ గెలుపు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గెలుపు అవుతుందని, ప్రజలంతా ఒకటై భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మోజెస్ మాదిగ, హైదరాబాద్ ఇన్చార్జ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్యాంసుందర్, తో పాటు హన్మకొండ ప్రేమ్ కుమార్, తెలంగాణ మాదిగ దండోరా అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

### కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డితో ప్రచారంలో

## పాల్గొన్న కో ఆర్డినేటర్ రామ్ దారి బాబు..

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



శనివారం భారతీయ జనతా పార్టీ రహమత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు టీ. లక్ష్మణ్ సమక్షంలో కార్మిక నగర్ (జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్ డివిజన్ లొ జరిగిన ఎన్నికల ప్రచారంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి. కార్మిక నగర్ లోని ప్రతి ఇంటికి వెళ్లి, బిజెపి కరపత్రాలను పంచి జూబ్లీహిల్స్ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపిం చాలని స్థానికులను కోరారు ఈ కార్యక్రమంలో డివిజన్ కి సంబంధించిన సీనియర్ నాయకులు, కో,ఆర్డినేటర్ రామ్ దారి బాబు పాల్గొన్నారు వారి తోపాటు , కార్యకర్తలు, మహిళ నాయకురాళ్లు, పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ నగర్ 251 పోలింగ్ బూత్‌లో ప్రచారంలో పాల్గొన్న ఎం.ఎల్.ఎ. వీర్లపల్లి శంకర్‌తో పాటు గంగరాజు సిద్దన్న

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో వచ్చేనెల( నవంబర్ 2025) 11 వ తారీకు జరిగే ఉప ఎన్నిక లో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా యూసుఫ్ గూడా డివిజన్ శ్రీకృష్ణ నగర్ లో ప్రతిరోజు ప్రచారాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగరాజు సిద్దన్న. కాంగ్రెస్ పార్టీ యూసుఫ్ గూడా డివిజన్ నాయకులు తనకు ఇచ్చిన 251 పోలింగ్ బూత్ లో నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా ప్రచారానికి ముఖ్య అతిథిగా వచ్చిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు గంగరాజు సిద్దన్న. వారితో కలిసి బి, సి, బ్లాక్ లకు (251 బూత్) కు సంబంధించిన ఓటర్లను కలిసి వారికి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పథకాల కరపత్రాలను పంచారు శంకరన్న. ఈ కార్యక్రమం కృష్ణానగర్ లో ఉన్న ప్రముఖ పూర్ణ టిఫిన్ సెంటర్,కమిటీ హాల్ ప్రాంతాలలో జరిగింది ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ వీర్లపల్లి శంకర్మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకే ఓటు వేసి వి. నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమం లో డివిజన్ సంబంధించిన ముఖ్య నాయకులు, మహిళ నాయకు రాళ్లు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మంత్రి వివేక విస్తృత ప్రచారం

### అడుగడుగునా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ప్రజల నీరాజనం...

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్పేట్ డివిజన్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర మంత్రి వివేక, కొమ్మూరి ప్రతాపరెడ్డి, కూన శ్రీశైలం గౌడ్ , తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావులో శనివారం కాంగ్రెస్ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం నిర్వహిం చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా ఘనవిజయం సాధించడమే కాకుండా అత్యధిక మెజారిటీతో నవీన్ యాదవ్ గెలుపు పొందడం ఖాయమని వివేక్ ఇతర కాంగ్రెస్ నేతలు ధీమా వ్యక్తం చేశారు. విస్తృత ప్రచార కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు కోసం బోరబండలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ప్రచారం

ఏ ఎం న్యూస్ ఓయూ:



జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బోరబండ డివిజన్ వినాయక రావునగర్ పలు బస్తిలలో ఉన్న ఓటర్లను కలసి కమలం గుర్తుకు ఓటు వేసి, BJP అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని బూతు నెంబర్ 314లో ప్రచారం చేస్తున్న ఉప్పల్ నియోజకవర్గ నాచారం డివిజన్ బీజేపీ నాయకులు మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, ఈ ప్రచారంలో నాచారం డివిజన్ నాయకులజిల్లా obc మోర్చా నాయకులు హనుమంత్ బిరాధర్,డివిజన్ మహిళమోర్చ అధ్యక్షురాలు మంజులవాని, నవీన్ చింటూ,క్రాంతికుమార్, బోరబండ డివిజన్ నాయకులు అభిషేక్ నాయక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ప్రతిభను, ఇష్టాన్ని ప్రోత్సహించాలి: ప్రాజెక్ట్ ఇన్చార్జ్ నమ్రత

### – పిల్లలకు స్వెటర్లు, బ్యాగులు, న్యూట్రీషియన్ కిట్స్ పంపిణీ

ఏ ఎం న్యూస్ / హైదరాబాద్ :




సీతాఫల్మండి డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో జరిగిన (ఫ్యామిలీ బేస్డ్ కేర్ ప్రోగ్రాం ) పేరెంట్స్ మీటింగ్ లో భాగంగా రెయిన్బోహోమ్స్ నైటింగేల్ హోం ఫర్ బాయ్స్ మరియు గర్ల్స్ ప్రాజెక్ట్ ఇన్చార్జ్ నమ్రత మాట్లాడుతూ పిల్లల్లోని టాలెంట్ ని మరియు చదువులను మరి వారి ఇష్టాన్ని కొంతవరకు తల్లిదండ్రులుగా గుర్తుంచి ప్రేరేపించాలి అని దానివల్ల జరిగే మంచి చెడుల గురించి పిల్లలకు వివరించాలని సూచించారు. పిల్లల్లోపల నిజాయితీ అనే ఒక విశ్వాసం నమ్మకాన్ని మనం నేర్పించినప్పుడే ఆ పిల్లలు మనల్ని మోసం చేయకుండా ఒక మంచి దారిలో ప్రయాణిస్తూ వారు ఎటువంటి చెడు అలవాట్లకి లొంగకుండా వారి లక్ష్యాలను చేరే దారిలో పయనిస్తూ ఉంటారు. దానికి మన తల్లిదండ్రులుగా మన వంతుగా సహకరించాలని పిలుపు నిచ్చారు. చలికాలం ప్రారంభం కావడంతో పిల్లలకు రెయిన్బో హోమ్ మరియు నైటింగేల్ హోమ్స్ వారి సహకారంతో పిల్లలకి ఉచితంగా స్వెటర్లు టవాలా స్కూల్ బ్యాగులు,మరియు న్యూట్రిషన్ కిట్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇన్ చార్జర్ నమ్రత, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు కళావతి, రాజు, లర్నింగ్ సెంటర్ టీచర్ మౌనిక, మంజుల, మరియు ఫ్యామిలీ బేస్డ్ కేర్ ప్రోగ్రాం చిల్డ్రన్ఫ్యామిలీ బేస్డ్ కేర్ ప్రోగ్రాం పేరెంట్స్ పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర చీఫ్‌ను కలిసిన బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య సభ్యులు

ఏ ఎం న్యూస్ ఓయూ:



కొత్తగా ఏర్పడిన తార్నాక డివిజన్ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య కమిటీ సభ్యులు శనివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావును కలిశారు. ఈసందర్భంగా వారు చేపట్టబోయే కార్యక్రమాల గురించి ఆయనకు వివరించారు. నవంబర్ 9న కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్తీక మాసం వనభోజనాలకు రామచంద్రరావును ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ ఎం.ధర్మ ప్రకాష్, సెక్రటరీ భాస్కర్, మహిళా ప్రెసిడెంట్ సుజాతమ్మ, జనరల్ సెక్రటరీ పి.రవీంద్ర నాథ్, మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ బి.సవిత, కృష్ణమోహన్, మల్కాజిగిరి కమిటీ నుంచి ఎం.మురళి, ఉప్పల్‌కమిటీ నుంచి సుజాత, సెంట్రల్ కమిటీ నుంచి సిఎసిఎస్ఎన్ శర్మ పాల్గొన్నారు.

## దళితుల గౌరవాన్ని పెంచండి...

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



గత బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులను మోసం చేసిందని ప్రజా ప్రభుత్వంలో దళితుల గౌరవాన్ని పెంచాలని కూకట్పల్లి నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవరావు దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ భుదాల అమర్ బాబులు విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో దళితులను పూర్తిగా మోసం చేసిందని ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ నిధులు కేటాయించకుండా దళిత బంధు పెట్టి దళితుల వద్ద డబ్బులు లాగి దళిత బందును దుర్వినియోగం చేసినారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ఇందిరమ్మ దళితుల ఆరాధ్య దైవం అని రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో దళితుల కార్పొరేషన్కు నిధులు ఇచ్చి దళితులకు వడ్డీలేని రుణాలను అందించి ఉపాధి కల్పించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహారావుకి దళిత సంక్షేమ సంఘాల నాయకులు కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంటెస్ట్ ఎమ్మెల్యే బి సంజీవ రావు,దళిత సంక్షేమ సంఘం యువజన విభాగం జాతీయ అధ్యక్షులు బి ఆనంద్ బాబు, ఆరు శ్రీను, సిహెచ్ గోపి, శ్రీను నాయక్, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఎంటిఏఆర్ టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీ యూనియన్

## ఎన్నికల్లో మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ విజయం

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



బాలానగర్ పారిశ్రామికవాడలో ఉన్న ఎం టీ ఏ ఆర్ టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీలో జరిగిన యూనియన్ ఎన్నికల్లో భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ తరపున పోటీ చేసిన మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ విజయం సాధించారు. శనివారం కంపెనీలో జరిగిన గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో వి.శ్రీనివాస్ గౌడ్ పోటీ చేసి సమీప బి ఎం ఎస్ అభ్యర్థి మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావుపై ఆరు ఓట్ల తేడాతో ఘన విజయం సాధించారు. పోటీలో పాల్గొన్న శ్రీనివాస్ గౌడ్ కు 193 ఓట్లు రాగా, పి రఘునందన్ రావుకు 1087 ఓట్లు, అలాగే సిఐటియు అభ్యర్థి కి 83 ఓట్లు పోలయ్యాయి.ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి మాయ రాజయ్యను పాపిరెడ్డి నగర్ కంటెస్టెడ్ అధ్యక్షులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రమేష్ యాదవ్,అక్కిరెడ్డి,మాయ బాల నర్సయ్య,కిరణ్,రాజేష్,సుధాకర్,కిశోర్, ఇతర కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

